# ఈ దేశంలో బాల్యం ఎందుకిలా బావురుమంటోంది?

**ఎ.వి.జి.ఎస్ మూర్తి కథ**

## బాల్యం

అది ఒక రెడ్ లైట్ ఏరియాలోని వ్యభిచారగృహం. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఆ గృహంనుండి ఓ యువతి వెలుపలికి వచ్చింది. గేటుదగ్గర కాపలాగూండా మత్తుగా జోగుతున్నాడు. 'తను సారాలో కలిపి ఇచ్చిన మత్తుమందు వీడిమీద బాగానే పనిచేసింది' అనుకుంటూ అడుగు ముందుకేసింది. ముఖానపట్టిన చెమటను చేత్తో అద్దుకుంటూ గుండెలనిండా ఊపిరిపీల్చుకుంది. మెల్లిగా గేటుతీసి పరుగులాంటి నడకతో ముందుకు సాగిపోయింది. చేతిలో ఉన్న పెద్ద సూట్‌కేస్‌ని ఆ చేతిలోంచి ఈ చేతిలోకి, ఈ చేతిలోంచి ఆ చేతిలోకి మార్చుకుంటూ ఆ వీధి చివరవరకూ వచ్చింది.

అప్పుడే ఓ రిక్షా అటువైపుగా రావడంతో

"బాబూ! స్టేషన్‌దాకా వస్తావా?" అని అడిగింది ఆశగా.

వాడు విసుగ్గా "ఇంటికెళ్తున్నానమ్మా... మరో బండి చూస్కోండి" అంటూ వెళ్ళబోయాడు. ఆమె అటూ, ఇటూ చూసింది. కనుచూపుమేరలో ఒక్క రిక్షా కనిపించలేదు.

"బాబూ... నువ్వెంతడిగినా ఇస్తాను... కాదనకు... నీకు పుణ్యం ఉంటుంది" అంది అతన్ని బతిమాలుకుంటూ. ఏమనుకున్నాడో, ఏమో... ఒక్కక్షణం ఆలోచించి... "సరే... ఎక్కండి" అన్నాడు బండి తిప్పుకుంటూ. గబగబా ఎక్కి కూర్చుందామె.

ఆమె స్టేషన్‌లో అడుగుపెట్టేసరికే ఏదో ట్రైన్ వచ్చి పట్టాలమీద నిలిచివుంది

ఓ పది రూపాయల నోటు రిక్షావాడి



చేతిలో పెట్టి వడివడిగా వెళ్ళి టికెట్ తీసుకుంది. ఆమె ఎక్కిన రెండు నిమిషాలకు తిరుమల ఎక్స్‌ప్రెస్ కదిలింది. సీట్లో కూర్చొని 'అమ్మయ్య!' అని తృప్తిగా నిట్టూర్చింది.

అది జనరల్ కంపార్ట్‌మెంట్ కావడంతో తరువాత స్టేషన్‌లో ఎక్కిన జనంతో పెట్టంతా క్రిక్కిరిసిపోయింది. ఖాళీగా ఉన్న చోటల్లో సందుచేసుకుని కూలబడుతున్నారు జనం. అరగంటకిగాని ఆ గోం

సద్దుమణగలేదు.

మెల్లిగా అందరూ నిద్రలోకి జోగసాగారు. ఆమె కూడా కళ్ళు మూసుకుంది. మూసుకున్న ఆ కళ్ళలో ఏవేవో స్మృతి చిత్రాలు... చితికిన బాల్యం తాలూకు చేదు జ్ఞాపకాలు... ఆమె మనసు కల్లోల సాగరమే అయింది.

అప్రయత్నంగా ఆమె కళ్ళు కన్నీటి బుగ్గలయ్యాయి. విస్మృతికి శక్యం కాని విషాదబాల్యం కన్నులముందు నిలిచింది.

* * *

"అమ్మా! ఆకలేస్తోందే..." అప్పుడే ఇంటికి వచ్చిన తల్లిని పొట్టచేత్తోపట్టుకుని అడిగింది రాణి.

"ఆకలేస్తే ఆ ఏట్లో పడిచావు... శనిముండ..." ఉరిమిచూస్తూ అంది తల్లి. బిక్క ముఖం వేసుకుని ఏడవసాగింది రాణి.

"ఏడుస్తావెందుకే దయ్యం!" అంటూ కొట్టడం మొదలుపెట్టిందా తల్లి. ఆ కొట్టడం, కొట్టడం నోరుమూసేదాకా కొడుతూనే వుంది. ఏడవడానికి కూడా ఓపిక సన్నగిల్లిపోయిన ఆ పసిది నిస్సత్తువగా నేలమీద పడిపోయింది.

మళ్ళీ కళ్ళు తెరిచేసరికి తల్లి ఇంట్లో లేదు. తండ్రి 'ఇంకో అమ్మ'తో మంచంమీద పడుకుని ఉన్నాడు. నీరసంగా కాళ్ళీడ్చుకుంటూ బయటకి వచ్చింది. ఎదురుగా ఉన్న మైదానంలో పిల్లలంతా ఆడుకుంటున్నారు. రాణికి కూడా ఆడుకోవాలనిపించింది. కాని, వంట్లో బొత్తిగా సత్తువలేదు. చెంపల క్రింద చేతులు పెట్టుకుని బావిగట్టు మీద కూర్చుంది దిగులుగా ఆడే పిల్లలవంక చూస్తూ.

కమచీకటి పడింది. ఇంకో అమ్మ వెళ్ళిపోతూ కనిపించింది. "ఇంకో అమ్మా.. ఇంకో అమ్మా... మా అమ్మేది... కనిపించటంలేదు" అడిగింది వెళ్ళి.

"ఏమోనే... నాకేం తెలుసు" అని కసిరికొట్టి వెళ్ళిపోయింది ఇంకో అమ్మ. ఉసూరుమంటూ లోపలికి వెళ్ళి పీకలదాకా తాగి, మంచంమీద పడి మత్తుగా దొర్లుతున్న తండ్రినడిగింది. "ఊ... ఊ..." అంటూ అటూ, ఇటూ దొర్లుతున్నాడేకాని సమాధానం చెప్పే స్థితిలో లేడతను. "ఛీ... ఈ నాన్నెప్పుడూ ఇంతే!" అనుకుని మళ్ళీ బయటికొచ్చి కూర్చుంది.

ఆ వీధి మొగదలలో ఓ చెత్తకుండీ ఉంది. ఎవరో ఒకావిడ ఎంగిలి విస్తట్లో అన్నాన్ని తెచ్చి ఆ కుండీలో పడేసిపోవడం రాణి కళ్ళలో పడింది. ఆకలితో అలమటించిపోతున్న రాణి కళ్ళలో రవ్వంత ఆశ వెలిగింది. లేని ఓపిక తెచ్చుకుని కాళ్ళకు బుద్ధి చెప్పి పరుగెత్తిందటువైపు.

అప్పటికే ఓ నల్లకుక్క, ఎర్రకుక్క అక్కడికి వచ్చి ఆ ఎంగిలాకుకోసం కాట్లాడుకోవడం మొదలుపెట్టాయి. ఎర్రకుక్క రాణికి తెలిసిందే. కాని ఆ నల్లకుక్కని చూస్తే మాత్రం భయం కలిగిందాపిల్లకి. చుట్టుపక్కల ఏదైనా కర్రపుల్ల దొరుకుందేమోనని చూసింది. విరిగిపోయిన చెట్టుకొమ్మ ఒకటే కనిపించింది. దాన్ని రెండు చేతులతో పట్టుకుని నల్లకుక్కని అదిలించింది. రాణి చేతిలోని ఆయుధాన్ని చూడగానే

ఎర్రికుక్క ఆమడదూరం పారిపోయింది. నల్లకుక్క రెండడుగులువెనక్కివేసి క్రూరంగా మొరగసాగింది రాజివైపు చూస్తూ.

రాజి ఇంకొంత దూరం దాన్ని తరిమి చెత్తకుండీ దగ్గరకు వచ్చింది. ఆత్రంగా ఎంగిలి విస్తరాకును తీసుకుని ఆవురావురుమంటూ తినసాగింది. నల్లకుక్క మొరుగుతూనే వుంది దూరంగా కూర్చొని.

అప్పుడే అటు వస్తోన్న తల్లికి ఆ దృశ్యం చూసి కడుపు మండింది. జుగుప్సాకరమైన కళ్ళతో కూతుర్ని చూస్తూ దగ్గరకి వచ్చింది. నిలువెల్లా వణికిపోతూ లేచినిలబడింది రాజి. రెక్కపట్టుకుని ఇంటికీడ్చుకొచ్చి వళ్ళు హూనమయ్యేటట్టు కొట్టింది తల్లి. తిన్నదంతా వాంతి అయింది రాజికి. ఏడ్చి, ఏడ్చి సొమ్మసిల్లిపడిపోయింది.

* * *


రాజికి పదమూడేళ్ళొచ్చాయి. ఇంటి పరిస్థితుల్లో మార్పులేదు. చాలీ చాలని తిండి, కట్టుకోవడానికి సరైన గుడ్డలు కూడా లేకపోవడం, అమ్మా నాన్నల పోట్లాటలు — రాజి మనసుని తీరని అశాంతికి గురి చేస్తున్నాయి.

ఆ ఇంటినుండి ఎక్కడికైనా పారిపోవాలనిపిస్తోందా అమ్మాయికి.

కానీ బ్రతకలేననే భయంవల్ల ఇల్లు కదలనివ్వడంలేదు. ఉన్నట్టుండి ఓరోజు తల్లి హఠాత్తుగా మాయమైంది ఇంట్లోంచి. వారం రోజులు గడిచిపోయినా తిరిగిరాలేదు.

ఊళ్ళో రకరకాలుగా అనుకున్నారు. తండ్రి తాగొచ్చి ఇంట్లో గోల చేశాడు, ఏదేదో మాట్లాడుతూ, ఆ గోల ద్వారా తల్లి ఎవరితోనో లేచిపోయిందని అర్థం చేసుకోగలిగింది రాజి.

తల్లి దూరమవడంతో రోజుకింత తిండి కూడా కరువైంది రాజికి. ఏం చెయ్యాలో, ఇంటిని వదిలి ఎక్కడికి వెళ్ళాలో తోచని పరిస్థితిలో రెండ్రోజులు గడిపింది. ఒకరోజు అడగలేక, అడగలేక ఓ ఇంట్లో అడిగి అన్నం



తింది.

ఒక రోజంటే పెట్టారు... రోజూ ఎవరు పెడతారు? ఎక్కడైనా పని దొరుకు
తుందేమోనని వీధి, వీధి తిరిగింది రాజి. అర్భకంగా ఉన్న ఆ అమ్మాయిని పనిలో పెట్టుకోవడానికి ఎవ్వరూ ఇష్టపడలేదు.

తండ్రే రాజి సమస్యకి పరిష్కారం చూపించాడు. కూతుర్ని వెంటబెట్టుకుని నగరం వచ్చాడు. అక్కడ ఎవరితోనో మాట్లాడి రాజిని వాళ్ళకప్పగించి, వాళ్ళ దగ్గర కొంత డబ్బు తీసుకుని ఎటో వెళ్ళిపోయాడు. తనని ఎవరో గొప్పవాళ్ళు పెంచుకోబోతున్నారని ఆశపడింది ఆ అ మాయకురాలు.

కాని మూడేళ్ళ తరువాత కాని ఆ అమ్మాయికి అర్థం కాలేదు తనో వేశ్యాగృహా నికి అమ్ముడుపోయినట్లు! మూడేళ్ళపాటు కన్నతల్లికంటే మిన్నగా చూసిన 'అమ్మగారే' ఓరోజు రాజిని వృత్తిలోకి దించింది. తన జీవితాన్ని నాశనం చేయవద్దని ప్రాధేయపడ్డ రాజిని చూసి వికృతంగా నవ్వింది ఆ వేశ్యమాత.

"మూడు వేలు పోసి నిను కొన్నది పెళ్ళిచేసి పంపడానికేటే... పిచ్చి వేషాలెయ్యక చెప్పిన మాటవిని సంపాదించటం నేర్చుకో. నువ్వు ఏడుపు ముఖం పెట్టుకుని కూర్చున్నావంటే వచ్చిన బేరం చెడిపోతుంది" అంటూ గదిలోకి తోసింది రాజిని. అంతే! అది మొదలు ఇరవై ఏళ్ళుగా ఆ నరకంలో జీవచ్ఛవంగా చీకటి జీవితం గడిపింది రాజి.

ముసలిదైన వేశ్యమాత అనారోగ్యంపాలై బాధ్యతనంతా తను నమ్మిన కాపలా గూండా మీద పెట్టి విశ్రాంతి తీసుకుంటున్న తరుణంలో, రాజి ఆ నరక కూపంనుండి బయటపడడానికి మార్గం అన్వేషించసాగింది. కాపలాగూండాతో ప్రేమ నటించి, వాడిని తన దాసుడిగా చేసుకుంది. వాడికామెమీద ఏమాత్రం అనుమానం కలుగలేదు. ఆమె చేతులమీదుగా మంచి నీళ్ళిచ్చినా అమృతప్రాయంగా తాగేవాడు.

అలాగే ఈరోజు రాజి ఇచ్చిన మత్తు కలిపిన సారా తాగి ఆమె విముక్తికి అవకాశం కల్పించాడు.

"అమ్మగోరూ... ఓ పదిపైసలుంటే దరమం సేయండి..."

ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది రాజి. ట్రైన్ ఏదో స్టేషనలో ఆగివుంది. చేతివాచీలో టైమ్ చూస్తే నాలుగయింది. సీటుక్రింద పెట్టిన సూట్‌కేస్‌ని చీకట్లో ఒకసారి చేత్తో తడిమి చూసుకుని నిశ్చింతగా ఊపిరి పీల్చుకుంది.

"అమ్మగోరూ... పదిపైసలుంటే దరమం సేయరూ..."

అప్రయత్నంగా ఆ పిల్లవైపు చూసింది రాజి.

'నైరాశ్యమంతా ఆ కళ్ళలోనే గూడుకట్టుకుని ఉందా!' అనిపించే ఆ చూపులు రాజి మన్నిత హృదయాన్ని కలుక్కుమనిపించాయి. బహుశా తొమ్మిదేళ్ళుంటాయేమో ఆ పిల్లకి... చిరుగులు పట్టి మాసిపోయిన గౌను, ఎండిపోయి పీచుల్లా వ్రేలాడుతున్న జుట్టు, అంత దారిద్ర్యంలోను ఎర్రగా

మెరుస్తోన్న లేలేత పెదవులు — అదీ ఆ పిల్ల ఆకారం!

"నీ పేరేంటి?" అడిగింది జాలిగా రాజి.

"ఏమో ... నాకు తెలియదు" అంది తమాషాగా తలతిప్పుతూ.

"మీ అమ్మా నాన్నా ఎక్కడ ఉంటారు?"

"ఏమో ... నాకు తెలవదు..." అదే సమాధానం మళ్ళీ చెప్పింది.

రాజి మనసు ద్రవించింది.

తల్లిదండ్రులెవరో తెలీకుండా, తన పేరేమిటో తెలీకుండా పెరుగుతున్న అనాధ వన్న మాట! ఏ తల్లి కన్నదో?... పెంచలేక ఏ ప్లాట్‌ఫారంమీదో... పేవ్‌మెంట్‌మీదో పారేసి పోయుంటుంది... దొరికింది తింటూ, తాగుతూ ఏదో గాలికి బతికేస్తోందీ పిల్ల... హుం... గాలివాటు బతుకులు!

ఆనందంగా ఆడుతూ, పాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎదగవలసిన పిల్లలు ఇలా వీధి బిచ్చగాళ్ళుగాను, జేబుదొంగలుగాను, పడుపు పాపలుగాను ఎందుకు తయారవుతున్నారు? ఈ దేశంలో బాల్యం ఎందుకిలా బావురుమంటోంది? వీళ్ళిలా తయారవడానికి బాధ్యులెవరు? ఎక్కడుంది లోపం? వ్యవస్థలోనా... వ్యక్తులలోనా...?

కడుపునిండా తిండిపెట్టలేక కన్న పిల్లలను అమ్మేసుకుంటున్న తల్లిదండ్రులు, నమ్మినవాడిచేత మోసగించబడి పురిటికందుల్ని చెత్తకుండీల్లో పడేసిపోతున్న కన్నెతల్లులు, కుచేల సంతానాన్ని కని పెంచటం చేతకాక వీధుల్లో వదిలేసే బాధ్యతారాహిత్యులైన తల్లిదండ్రులు, కామంతో కళ్ళు మూసుకుపోయి ప్రవర్తించే వ్యసనపరులు, గూండాలు — వీళ్ళు... వీళ్ళు...! వీళ్ళే ఈ వ్యవస్థకు పట్టిన చీడపురుగులు. వీళ్ళ తప్పులకు పర్యవసానంగానే బంగారు బాల్యం బుగ్గిపాలౌతోంది. పసిడిమొగ్గలు వికసించకుండానే వసివాడిపోతున్నాయి. తేజోవంతమైన బాల్యం వెలుగారిపోతోంది.

పెట్టలేని వాళ్ళు పిల్లల్ని కనకూడదని చట్టాలు రావాలి... ఆడదాన్ని మోసం చేసి తప్పించుకోవాలని చూసే మగవాడిని ఉరి తీయాలి... కామాంధులైన తాగుబోతుల్ని, గూండాల్ని నిలువునా కాల్చిపారెయ్యాలి — ఇలా జరిగిననాడు ఈ దేశంలో బాల్యం బంగారు రంగులు దిద్దుకుంటుంది. ఆరోగ్యవంతమైన, అందమైన బాల్యం వెల్లివిరుస్తుంది. చిన్నారులు చిరుదివ్వెల్లా వెలుగులు విరజిమ్ముతారు.

## సహాయం



"మీ జీవితంలో ఏనాడైనా ఎవరికైనా సహాయం చేసారా?" అడిగింది భార్య శాంతి.

"పాపం ఎదురింటావిడ పిల్లల్లేక బాధపడుతుంటే జాలి కలిగి సహాయం చేసాను. నా దయవల్ల ఇప్పుడావిడ కడుపుతో వుంది" అనేసి నాలిక్కరుచుకున్నాడు హేమంత్.

—కె.లక్ష్మీనారాయణ (సికిందరాబాద్)

చింతాక్రాంతమైన రాజి మనసులో ఓ ఆలోచన మెరుపులా మెరిసింది. ఆ అనాథపిల్లవైపు చూస్తూ "పాపా... నాతో వస్తావా?" అడిగింది ఆర్తిగా.

"యాడికి!?" ఆశ్చర్యంగా కళ్ళింత చేసుకుని అడిగిందా పిల్ల.

"నేనుండే చోటుకి... మా ఇంటికి..."

"నిజంగానా అమ్మగోరూ!"

"అవునమ్మా... నాతో రావటం నీకిష్టమేనా?"

ఆ పిల్ల ఒక్క నిమిషం ఆలోచించి" మరి నేనడుక్కోవద్దా?" అంది.

"నా దగ్గరుంటే నువ్వా పని చేయక్కర్లేదు... నేనే అన్నం పెడతాను... గుడ్డలు కుట్టిస్తాను... చదువు చెప్పిస్తాను" చిరునవ్వుతో అంది రాజి.

"ఆ!" అంటూ రాజి కాళ్ళ దగ్గరకొచ్చి కూర్చుందా పిల్ల వింతగా ఆమెను చూస్తూ.


"చెప్పు... నేనిచ్చే పదిపైసలు కావాలా.. నేనే కావాలా?"

"పదిపైసలొద్దమ్మగోరూ... మీకాడ్నే ఉంటా... మీ ఇంటికాడ పనిప్పించండి... సేపి పెడతా... అంట గిన్నెలు తోముతా... బట్టలుతుకుతా..." అంటూ చెప్తోందాపిల్ల.

"అవేం నువ్వు చేయక్కర్లేదమ్మా! నిన్ను నా కన్నబిడ్డలా పెంచుకుంటాను... నా బంగారు తల్లిగా చూసుకుంటాను" ఆ పిల్ల తలమీద చెయ్యివేసి ప్రేమగా నిమురుతూ అంది రాజి.

చిరుదీపాల్లా వెలిగాయి ఆ పసిదాని కళ్ళు!

*



టి.యల్.సరస్వతి (గుంటూరు)